VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# మహానేత-మన్నించు

**-పేరుకే జయంతి వేడుకలు**
**-దిగవంత మహానేతకు ఘోర అవమానం..!?**
**-భారీ గజమాల వేయలేని నాయకత్వం**
**-దిగవంత ముఖ్యమంత్రి వైయస్సార్ అభిమానుల్లో ఆగ్రహం**



ఆత్మకూరు జులై 8 వార్త సాక్ష్యం



నల్లమల్ల కొండల్లో హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెంది స్వర్గీయులైన రెండు తెలుగు రాష్ట్రాల మహానేత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా మహానేత... మన్నించు అంటూ నియోజకవర్గ ప్రజలు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం వైయస్సార్ స్మృతి వనంలో జరిగిన మహానేత వైయస్సార్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి భారీ గజమాల వేసే నాయకుడు కరువయ్యారని చెప్పవచ్చు ఎంత పెద్ద విగ్రహం ఉన్న ఆ మహానేతకు అభిమానం ఉన్న నాయకులు భారీ గజమాలతో జయంతి వేడుకలను నిర్వహిస్తారు కేవలం ఆయన విగ్రహాన్ని వదిలేసి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరుపుకున్న సంఘటన నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం లో చోటు చేసుకుంది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసే నాయకుడే కరువయ్యారని చెప్పవచ్చు ఈ జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాల కనిపించకపోవడంతో అక్కడికి వచ్చే పర్యాటకులు అభిమానులు పార్టీ శ్రేయోభిలాషులు నాయకత్వ లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు కనీసం ఆ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం పార్టీ నేతలు ఇవ్వలేదంటూ అదే పార్టీలో కొందరు సీనియర్ నేతలు మండిపడ్డారు ఏది ఏమైనప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి భారీ గజమాల వెయ్యకపోవడంతో ఎంతోమంది అభిమానులు, నియోజకవర్గ ప్రజలు నిరాశకు గురైన సంఘటన శ్రీశైలం నియోజకవర్గం లో రాజకీయ లోపాలు ఎలా ఉన్నాయి అనడానికి ఇదే ఒక నిదర్శనం అని చెప్పవచ్చు...!

## ప్రైవేట్ ఆస్పత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రారంభం

**-పేదలకు నాణ్యమైన ఉచిత వైద్య చికిత్స**
**-ఈహెచ్ఎస్ సేవలు కూడా అందుబాటులోకి**

చీరాల జులై 8 వార్త సాక్ష్యం



వైద్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు మాలకొండయ్య, నరేంద్రవర్మ చీరాల పట్టణంలోని శ్రీ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవ, ఈహెచ్ఎస్ పథకాల ద్వారా ఉచిత వైద్య సేవలు ప్రారంభమయ్యాయి. పేదలు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన చికిత్స అందించడంలో ఈ సేవలు కీలకమని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ వైద్యసేవతో పాటు ఈహెచ్ఎస్ (ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్) సేవలు చీరాల పట్టణంలోని శ్రీ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సేవలను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన వైద్య చికిత్స అందించడంలో ఎన్టీఆర్ వైద్యసేవ కీలక భూమిక పోషిస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఈహెచ్ఎస్ పథకం ద్వారా ప్రత్యేక వైద్య సేవలను పొందవచ్చని తెలిపారు. ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఈ రెండు సేవలు అందుబాటులోకి రావడం చీరాల, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. శ్రీ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని తెలిపింది. అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు ఆస్పత్రి కట్టుబడి ఉంటుందని వెల్లడించింది. కార్యక్రమంలో వైద్యులు, ఆస్పత్రి యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలల తరహాలో- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**-కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**
**-మధ్యాహ్న భోజనం పథకంలో విద్యార్థులకు స్వయంగా భోజనం తినిపించిన నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య**
**-తల్లిదండ్రుల ఆశయాల కోసం ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలి ఉన్నత శిఖరాలు సాధించాలి**
**-విద్యార్థుల పట్ల అభిమానంతో పాఠశాలలో అన్నం తినిపిస్తున్న నందికొట్కూరు ఎమ్మెల్యే**

నందికొట్కూరు జులై 8 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రివర్యులు యువ నాయకుడు నారా లోకేష్ సహకారంతో కార్పొరేట్ పాఠశాలల తరహాలో ప్రభుత్వ పాఠశాల ను అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యా బోధన, క్రమశిక్షణతో, విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు బుధవారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థికి మధ్యాహ్నం భోజనం సమయంలో ఎమ్మెల్యే చేతులతో విద్యార్థికి భోజనం తినిపించారు పాఠశాల విద్యార్థులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టు గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు మధ్యాహ్న భోజనం పథకంలో రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థులతో మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాల కోసం కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే జయసూర్య విద్యార్థులకు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందిస్తూ విద్యార్థులకు కావాల్సిన మౌలిక



సదుపాయాలు కల్పిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు వీరి వెంట టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో- ఆశయం ఒక్కటే- వర్గాలే వేరు






**-శ్రీశైలం నియోజకవర్గం లో రెండు వర్గాల మధ్య జరిగిన మహానేత వైయస్సార్ జయంతి వేడుకలు**
**-ఐకమత్యంతో పని చేయాల్సిన వైసీపీ పార్టీలో నాయకత్వ లోపాలు మరోసారి నిరూపించుకున్నారు**
**-మాజీ ఎమ్మెల్యే శిల్ప వర్గం...వర్సెస్.. బుడ్డా శేషారెడ్డి వర్గల తో జయంతి కార్యక్రమాలు**
**-ఆత్మకూరు పట్టణంలో హాట్ టాపిక్ గా మారిన వైసీపీ రాజకీయాలు**

ఆత్మకూరు జులై 8 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జెండా మోసిన ప్రతి నాయకుడిని కార్యకర్తను గుర్తుపెట్టుకుంటానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్ర ప్రజల మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాల కోసం ఐకమత్యంగా కలిసికట్టుగా పనిచేయాల్సిన పార్టీ నేతల్లో మరోసారి రెండు వర్గాల మధ్య దిగవంత వైయస్సార్ మహానేత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి, 77వ జయంతి వేడుకలను శ్రీశైలం నియోజకవర్గం లో ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించేవారు బుధవారం ఆత్మకూరు పట్టణంలో జరిగిన రెండు వర్గాల మధ్య వైసీపీ నాయకుల నాయకత్వ లోపాలతో మరోసారి విభేదాలు ఉన్నాయంటూ నిరూపించుకున్నారు ఒకవైపు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులతో పెద్ద ఎత్తున కలిసికట్టుగా జయంతి వేడుకలను నిర్వహించారు మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో గౌడు సెంటర్లో వైయస్సార్ జయంతి సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతల ఆశయం ఒక్కటే... వర్గాలే వేరు అంటూ మరోసారి నిరూపించుకున్నారు ఆపదలో ఉన్న రక్త సహాయం అందించాలనే సంకల్పంతో బుడ్డా శేషారెడ్డి వైయస్సార్ ఆశయాలకు దీటుగా అభిమానం చాటుకున్నారు సరైన సమయంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వైయస్సార్ జయంతి వేడుకల సందర్భంగా మంచి కార్యక్రమాన్ని ప్రజలకు చాటి చెప్పే విధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి ప్రజల పక్షాన నిలిచారు మరోవైపు ఇదే తరహాలో జరుగుతున్న రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాలు చేపట్టారు ఒకే పార్టీలో వచ్చిన నాయకులు కార్యకర్తలు ఈ రక్త దానం శిబిరం వైపు తొక్కి చూడలేదు ఇక్కడే నాయకత్వ లోపాలు బయటపడ్డాయి అంటూ పట్టణ ప్రజల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై రెండు వర్గాల మధ్య జరుగుతున్న రాజకీయ చదరంగంలో శిల్ప వర్సెస్.. బుడ్డా శేషారెడ్డి అంటూ పట్టణంలో ఎటు చూసినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాల మధ్య జరుగుతున్న రాజకీయ చర్చలే కొనసాగుతున్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయం కోసం ఐక్యమత్యంతో కలిసిమెలిసి రాజకీయాలు చేస్తారా..!? లేక రెండు వర్గాలతో రాజకీయాలు కొనసాగిస్తారా..!? అనే విషయాన్ని వేచి చూద్దాం

# శ్రీశైలం నియోజకవర్గం- టిడిపి పార్టీలో- ముఖద్వారాలు తెచ్చుకున్నాయి

**-వైసిపి పార్టీ నేతల భారీ వలసలతో టిడిపిలో చేరికలకు సిద్ధం**
**-నేతల్లో ఉత్సాహం నింపుతున్న టిడిపి క్యాడర్**
**-అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే ఆశయం కోసం వైసిపి పార్టీ వీడుతున్న సీనియర్ నేతలు**
**-తమదైన శైలిలో రాజకీయాలు కొనసాగిస్తామంటున్న నియోజకవర్గ ఎమ్మెల్యే**
**-టిడిపి పార్టీలో కష్టపడి పనిచేసే నాయకత్వానిక పెద్దపీట**
**-శ్రీశైలం నియోజకవర్గం లో త్వరలో వైసిపి నేతల ఖాళీ ఖాయం అంటున్న మేధావి వర్గాలు..?**

ఆత్మకూరు జులై 8 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గం లో తాజా రాజకీయాల పరిణామాల దృశ వాడి వేడిగా రాజకీయాలు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గంలో కొత్త తరహాలో రాజకీయాలు కొనసాగిస్తున్నారు వర్గ విభేదాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి పార్టీలో వైయస్సార్ పార్టీ నేతలకు ఆహ్వానం పలికేందుకు ముఖద్వారాలు తెరుచుకున్నాయి అంటూ స్థానిక ఎమ్మెల్యే ఆహ్వానం పలుకుతున్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పని చేస్తున్న ముఖ్య నేతలే భారీ చేరికలతో పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం వైయస్సార్ పార్టీ నేతల భారీ వలసలతో టిడిపి పార్టీలో క్యాడర్ పెంచుతూ నాయకుల్లో కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు ఇటీవల కాలంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన 9వ వార్డు మాజీ కౌన్సిలర్ సుల్తాన్ భాష వైసిపి పార్టీ వీడి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపి కండువతో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు అభివృద్ధి కోసం పాటుపడే ఎమ్మెల్యే ఆశయం కోసం వైసిపి పార్టీ వీడి టిడిపి పార్టీలో చేరేందుకు ముఖ్యమైన నేతలు కీలక రాజకీయాలను కొనసాగిస్తున్నారు టిడిపి పార్టీలో కష్టపడి పనిచేసే నాయకత్వానికి పెద్దపీట చేస్తున్నారు ఈ నేపథంలోనే శ్రీశైలం నియోజకవర్గం లో త్వరలో జరగబోయే తాజా రాజకీయాలలో వైసీపీ నేతలు ఖాళీ... ఖాయం అంటూ.. రాజకీయ విశ్లేషకులు మేధావులు చర్చించుకోవడం నియోజకవర్గంలో మరో రాజకీయ చర్చ ప్రజల్లో కొనసాగుతుంది వరుసగా వైసీపీ పార్టీ నేతల చేరికలతో టిడిపి పార్టీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఎదురులేని నాయకత్వం కొనసాగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వైఎస్సార్ సేవలే స్ఫూర్తి

రెంటచింతల జులై 8 వార్త సాక్ష్యం

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతిని రెంటచింతలలో వైఎస్సార్ అభిమానులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని జెండాచెట్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, అతిదూతల వృద్ధాశ్రమంలో అన్నదానంతో పాటు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ నవలూరి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమాన్ని పరిపాలనకు కేంద్రబిందువుగా మార్చిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ గృహాలు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. అందుకే వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, మీసాల మల్రెడ్డి, వెన్న వెంకటేశ్వర్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య యాదవ్, పల్లెర శివారెడ్డి, పల్లెర గౌతంరెడ్డి, పేర్ల లక్ష్మయ్య యాదవ్, పల్లెర సంతోష్‌రెడ్డి, పమ్మి సీతారాంరెడ్డి, ఏలూరు సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



